అసైన్డ్‌భూముల్లో కట్టడాల తొలగింపునకు రెవెన్యూ అధికారుల చర్యలు

-గడువు కోరిన రైతు, సద్దుమణిగిన వివాదం

యాలాల, మార్చి 1, ప్రభాతవార్త: యాలాల మండలపరిధిలోని సర్వేనంబరు 64లోగల వివాదాస్పద భూమిలో కట్టడాలను తొలగింపుచర్యలు గందరగోళానికి దారితీశాయి. సదరు పట్టాదారునకు, రెవెన్యూ అధికారుల మధ్య కొంతమేర వాగ్వాదంజరిగింది. అసైన్డ్‌భూముల్లో కట్టడాలు ఉండరాదనే నిబంధనల మేర కట్టడాలను తొలగించేందుకు యాలాల రెవెన్యూఅధికారులు జెసిబియంత్రాలను తీసుకువచ్చారు. పట్టాదారు అడ్డుకోవడంతో కొంతగందరగోళం జరిగింది. పోలీసులు రంగప్రవేశంచేశారు. నాలుగురోజుల్లో కట్టడాలుతొలగిస్తామని పట్టాదారు లిఖితపూర్వకంగా హామీనివ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. కోకట్ గ్రామపంచాయతీపరిధిలో సర్వేనంబరు64లో సుమారు ఐదుదశాబ్దాలక్రితం మహామూదబేగంనకు ప్రభుత్వం ఒక ఎకరా అసైన్డ్‌భూమి ఇచ్చింది. గతయేడాది డిసెంబరులో ప్రభుత్వం ఆభూమిని ఖేలో ఇండియాకోసం కేటాయించడం జరిగింది. ఇటీవల సదరురైతు ఆభూమిచుట్టూ సిమెంటుస్తంభాలు నిర్మించి,ప్రహరీగోడనిర్మాణం చేపట్టారు. శనివారం యాలాలరెవెన్యూఅధికారులు అసైన్డ్‌భూముల్లో కట్టడాలను జెసిబియంత్రంతో తొలగింపుచర్యలు చేపట్టటంతో గందరగోళం నెలకొంది.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

జిల్లాస్థాయి క్రీడలకు పిఆర్‌ఆర్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తాం

-శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: గ్రామీణప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పిఆర్‌ఆర్ మిని స్టేడియాన్ని అభివృద్ధిచేసి, జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తామని శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. దివంగత పట్నం రాజేందర్‌రెడ్డి 37వ వర్ధంతిని పురస్కరించుకొని షాబాద్ మండలకేంద్రంలోని పీటర్ కళాశాలలో, మండలపరిధిలోని మద్దంగూడ,గొల్లూరుగూడగ్రామాల్లో ఆయన విగ్రహాలకు మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి. మాజీ జడ్పిటిసి పట్నం ఆనినాష్‌రెడ్డితోకలిసి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. అనంతరం పిఆర్‌ఆర్ మినీస్టేడియంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ.. గ్రామీణప్రాంతాల్లోని యువతలో ఎంతో క్రీడా నైపుణ్యం దాగి ఉందని, క్రీడల్లో రాణించేందుకు మండలకేంద్రంలోని పిఆర్‌ఆర్ స్టేడియాన్ని రూ.50 లక్షలనిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ జిల్లాస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తామన్నారు. అభివృద్ధికోసం గ్రామీణ పేదక్రీడాకారులకు సహాయంచేస్తామన్నారు. షాబాద్‌మండలంలోని గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ

కీసర, మార్చి 1, ప్రభాతవార్త:
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీభవానీరామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిసాయి.బ్రహ్మోత్సవాలు చివరిరోజు కావడంతో నగరం నలుమూలలనుండి అధికసంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం రాజగోపురానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు అభిషేకాలు, పూజలు చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోభాగంగా రుద్రస్వాహాకార హోమాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, సామూహిక అభిషేకం (కళ్యాణమండపంలో), క్షేత్రదిగ్బలి, పూర్ణాహుతి, వేదపండితుల ఆశీర్వచనం తదితర పూజాకార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ తటాకం నారాయణశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు నల్ల మధుసూధన్‌రెడ్డి, పోచబోయిన రాజు, రెడ్డబోయిన ప్రవీణ్‌కుమార్, మొరుగు ముత్యాలు, దుండిగల దుర్గాప్రసాద్‌గౌడ్, సామల అమరేందర్, నల్లోల కుమార్, కందాడి రాజిరెడ్డి, జూపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళన

-బీబీనగర్ నుంచి తరలింపుపై ధర్నా

విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చిస్తున్న అధికారులు

ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:
ఆర్మీ కళాశాలలో అరకొర వసతులపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. తమ సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసు ందని శనివారం కళాశాల ఆవరణలో తల్లిదండ్రులతో కలిసి బైఠాయించి ధర్నాచేశారు. ఘట్‌కేసర్ సిఐ పరశురాం, ఎస్ఐ శేఖర్‌లు చేరుకొని ఆందోళన చేస్తున్న విద్యార్థినులు శాంతింపజేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితంలేకుండా పోగా వారు తమ నిరసనను తీవ్రతరంచేస్తూ పెద్దపెట్టున నినాదాలుచేశారు. కళాశాల ప్రిన్సిపాల్, నిర్వాహకులు విద్యార్థినులు, తల్లిదండ్రులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లక్ష్మీదేవిగూడెం పరిధిలోని అద్దెభవనంలో నిర్వహిస్తున్న ఆర్మీ కళాశాలను మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ సమీపంలోని మూతపడ్డ ప్రిన్స్టన్ ఇంజనీరింగ్ కళాశాలలోకి తరలించారు. అప్పటికే ఇక్కడ మహేంద్రాహిల్స్ మహిళా సాంఘికసంక్షేమ డిగ్రీ గురుకులకళాశాలను నిర్వహిస్తున్నారు. కాగా లక్ష్మీదేవిగూడెంలోని ఆర్మీ కళాశాల ఉన్నభవనాన్ని యజమాని రాక్‌వుడ్‌స్కూల్‌కు అద్దెకు ఇవ్వడంతో అక్కడ ఖాళీచేయించగా అధికారులు ఆర్మీ మహిళాకళాశాలను అంకుశాపూర్‌కు తరలించారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆర్మీ కళాశాలను తరలించారని ఇక్కడ కళాశాలలో ఆర్మీవిద్యకు అవసరమైన సౌకర్యాలులేవని అరకొరవసతులతో ఇబ్బందులు పడుతున్నామని కొన్ని నెలలుగా విద్యార్థినులు నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇక్కడ మూడు గురుకుల డిగ్రీ కళాశాలలు ఉస్మానియా విశ్వవిద్యాలయంకుచెందినవి కాగా ఆర్మీ కళాశాల మాత్రం నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీకి చెందినదని ఇలాగ ఒకేప్రాంగణంలో నిర్వహించడం విరుద్ధమని ఆరోపించారు. శనివారం విద్యార్థులు తమతల్లిదండ్రులతోకలిసి ధర్నాచేయగా బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డిలు చేరుకొని విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలిపి వారితోపాటు బైఠాయించారు. బాత్‌రూమ్‌లు, నీటివసతి సరిగాలేదని ఇరుకుగదులతో ఆరోగ్యంపై ప్రతికూలప్రభావం చూపుతున్నాయని సమస్యలుతీర్చాలని విజ్ఞప్తిచేస్తే భ ద్రతపేరుతో తాళాలువేసి నిర్బంధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆర్మీ కళాశాలకు సంబంధించి శారీరక దారుఢ్యంకోసం ఉండాల్సిన శిక్షకులులేరని, యుపిఎస్‌సి పరీక్షలకు ప్రత్యేకమైన అధ్యాపకులతో తరగతులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ నైపుణ్యత కల్గిన అధ్యాపకుల కొరత ఉందని, ఆర్మీ డైరక్టర్, మేజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విమర్శించారు. మౌలికసదుపాయాలైన హస్టల్, తరగతులు, మరుగుదొడ్లు సరిగాలేవని మహేంద్ర హిల్స్ కళాశాల విద్యార్థులు వినియోగిస్తున్న టాయిలెట్స్‌ను ఉపయోగిందుకోవాల్సిన దుస్థితి నెలకొందని రాష్ట్రప్రభుత్వం ఆర్మీ కళాశాలను పూర్తిగా నిర్వీర్యంచేసే పరిస్థితి కనబడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. అత్యంత ప్రాధాన్యమైన ఆర్మీకళాశాలలకు సంబంధించి అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేలా విద్యాశాఖ ఉన్నతాధికారులకు సిఎంరేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వాలని, లేకుంటే పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని బిజెపి నాయకులు స్పష్టంచేశారు.

పరీక్షాకేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:
జిల్లాలో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాయ సముదాయ భవనంలోని సమావేశమందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధితశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మార్చి 5నుండి 25వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదివరకు జరిగే పదవతరగతి వార్షికపరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఒక్కో పరీక్షాకేంద్రానికి ఒకరుచొప్పున సిట్టింగ్ స్క్వాడ్‌లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించాలన్నారు. అదేవిధంగా ఏర్పాటుచేసిన రూట్లలో రూట్ అధికారులనుకేటాయించామని వెల్లడించారు. పరీక్షాకేంద్రాల్లో ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, మొబైల్‌ఫోన్లను అనుమతించకూడదన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షాకేంద్రాలవద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలుచేపట్టాలని, ముఖ్యంగా కేంద్రాలలో నిరంతరవిద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని, ఇతర మౌలికసదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్‌ఎస్కార్డ్‌తో ప్రభుత్వవాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు.

-బర్డ్‌ఫ్లూతో కోళ్ల పరిశ్రమ విలవిల

-భారీగా పడిపోయిన చికెన్ అమ్మకాలు
-కొనుగోలుకు వెనకాడుతున్న ప్రజలు
-వెలవెలబోతున్న షాపులు

రంగారెడ్డి అర్బన్, మార్చి 1, ప్రభాతవార్త:
బ్లడ్‌గ్రూప్ కారణంగా చికెన్‌పేరు వింటేనే జిల్లా వాసులు హడలిపోతున్నారు. చికెన్ అమ్మకాలు ఒక్కసారిగా పడిపోయాయి. జిల్లాలో అత్యధిక రేంజ్‌లో జరిగే వ్యాపారంలో కోళ్లపరిశ్రమ కూడా ఒకటి. సీజన్‌తో సంబంధం లేకుండా వ్యాపారులు ఎప్పటికీ దండిగా కలెక్షన్‌ను కట్టబెట్టే వ్యాపారాలలో ఇది మొదటిస్థానంలో ఉంటుంది. జిల్లావ్యాప్తంగా కోళ్లపరిశ్రమపై వేలాదిమంది ఆధారపడి ఉన్నారు. వ్యాపారులు హోల్‌సేల్ డీలర్లు రిటైల్ డీలర్ వ్యాపారులు చికెన్‌సెంటర్లు, హోటల్, రెస్టారెంట్ దాబాలు ఇలా ఎన్నెన్నో వ్యాపారాలు కోళ్ల పరిశ్రమతో సంబంధాలుకలిగి ఉన్నాయి. వెంకాబ్, సుగుణ, రామ్‌రెడ్డి వంటి పేరున్న కంపెనీలతో వ్యాపార సంబంధాలుకలిగి ఉన్న పౌల్ట్రీవ్యాపారులు జిల్లాలోప్రతిరోజు లక్షలరూపాయలలో బిజినెస్ చేస్తున్నారు. కోళ్లల్లో ఇటీవల బర్డ్‌ఫ్లూ బయటపడ్డ కారణంగా లక్షలాదికోళ్లు పౌల్ట్రీఫామ్‌లో బర్డ్‌ఫ్లూతో చనిపోవడంతో పౌల్ట్రీ మూసుకోవాల్సి రావడంతో పాటు కోడిగుడ్ల ఉత్పత్తి తగ్గిపోవడం ఉత్పత్తి అయినగుడ్లు మార్కెట్లో అమ్మకపోవడంతో వ్యాపారులు దారుణంగా నష్టపోతున్నారు. కోళ్ల పరిశ్రమ బర్డ్‌ఫ్లూ దెబ్బకు కుదేలైపోయింది. జిల్లావ్యాప్తంగా పెద్దయెత్తున బ్రాయిలర్,లేయర్, పౌల్ట్రీఫామ్‌లున్నాయి.రోజుకు టన్నులకొద్దీచికెన్, లక్షలలోగుడ్ల వినియోగం ఉంటుందని తెలుస్తుంది. మార్కెట్లో మటన్‌ధరలతో పోలిస్తే చికెన్‌ధర తక్కువ ఉండడంతోపాటు మధ్యతరగతి కుటుంబాలకు కూడా చికెన్‌ధర అందుబాటులో ఉండటంతో చికెన్ వినియోగం మార్కెట్లో ప్రతిరోజుటన్నుల్లో ఉంటుంది. ఆదివారం మరింత పెరుగుతుంది.

దెబ్బ కొట్టిన బర్డ్‌ఫ్లూ...
జట్‌స్పీడులో దూసుకుపోతున్న కోళ్లపరిశ్రమలను బర్డ్‌ఫ్లూవ్యాధి ఒక్కసారిగా ఘోరంగా దెబ్బతీసింది. అంతుపట్టని వ్యాధితో కోళ్లపౌల్ట్రీలో వేలాదిసంఖ్యలో కోళ్లు చనిపోయాయి. వ్యాపారులు తేరుకుని నష్టనివారణచర్యలు ప్రారంభించేలోపే వాటిసంఖ్య లక్షల్లోకిచేరడం వంటి అంశాల్లో చికెన్‌వ్యాపారాలకు భారీగాదెబ్బకొట్టింది. బర్డ్‌ఫ్లూగురించి ప్రజలలో ఒక్కసారిగా ప్రచారం కావడంతో భయాందోళనకు గురికావడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. అంతుచిక్కని వ్యాధిబారినపడినా చికెన్ గుడ్లనితిన్న ప్రమాదకరమైనభయం ప్రతి ఒక్కరిలో గట్టిగాపడింది. దీంతో ఒక్కసారిగా చికెన్‌వ్యాపారం పడిపోయింది. దీంతో వివిధ కంపెనీల యాజమాన్యం చికెన్ తినడంద్వారా ఎలాంటి వ్యాధులు రావని తగినంత వేడి చేయాలని సూచిస్తూ ఉచిత చికెన్ గుడ్ల మేళాలు నిర్వహిస్తున్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

-ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

సమీక్షాసమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

చేవెళ్ళ, మార్చి 1, ప్రభాతవార్త:
పెండింగ్‌లోగల ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను అదేశించారు. జిల్లాలోని ప్రభుత్వభూములు కబ్జాకుగురికాకుండా రక్షించాలని జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో పెండింగ్‌ధరణిసమస్యల పరిష్కారంపై, ప్రభుత్వభూముల పరిరక్షణకు తీసుకోవాల్సినచర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లోగల ధరణిదరఖాస్తులను పరిష్కరించేవిధంగా చర్యలుతీసుకోవాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధమాడ్యూల్స్‌కింద దాఖలైనదరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈనెల 15వతేదీలోపు పెండింగ్‌లేకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ప్రభుత్వభూములు కబ్జాలకుగురికాకుండా ఆర్డిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లు, సర్వేల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేకడ్రైవ్ చేయాలన్నారు. ప్రభుత్వభూములనుగుర్తించి చుట్టూకడీలను వేయాలన్నారు. కార్యక్రమంలో కందుకూరు ఆర్డిఓ జగదీశ్వర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ,చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా,మొయినాబాద్ తహసీల్దార్ గౌతంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లిస్తే 25శాతం రాయితీ

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించిన జిల్లాకలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1, ప్రభాతవార్త:
గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్నవారు ఈ నెల31వతేదీలోపు ఎల్ఆర్ఎస్ రుసుంచెల్లిస్తే 25శాతంరాయితీ ఉంటుందని,ఈవిషయాన్ని మున్సిపల్‌కమిషనర్లు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు స్వయంగాఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శనివారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితోకలిసి కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి అర్హతగల దరఖాస్తులనుపరిశీలించి వారికి సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్‌చేసి ఈనెల31వతేదీలోపు క్రమబద్ధీకరణ రుసుం చెల్లించినట్లైతే ప్రభుత్వం 25శాతంరాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఆదిశగా జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు అందరూ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రతిమున్సిపాల్టీ వారీగా ఎన్నిదరఖాస్తులు వచ్చాయని, ఎన్నిపెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. ప్రతిరోజు ఈవిషయంపై పురోగతిని మెసేజ్ ద్వారా పంపాలని కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు.దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ రుసుంచెల్లించేందుకు ఆన్‌లైన్ ద్వారా లేదా వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల వద్ద చెల్లించే విధంగా వారికి మార్గనిర్దేశం చేయాలని ఆయన సూచించారు. రానున్నవేసవిలో నీటిఎద్దడి లేకుండా జిల్లాలో ఉన్న బోర్లను మరమ్మతులు చేయించాలని, అవసరమైతే చిన్న వాటర్‌ట్యాంకర్లను ఏర్పాటుచేసి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలుతీసుకోవాలని కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి,డిఆర్ఓ హరిప్రియ,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీకమిషన్‌చైర్మన్ బక్కి వెంకటయ్య

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి
హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:
రంగారెడ్డి జిల్లాలోని అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి.ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం జిల్లా సమీకృతకార్యాలయాల సముదాయభవనంలోని సమావేశమందిరంలో జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి, డిపివోలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీసు,రెవెన్యూ అధికారులు, ఎస్‌సి,ఎస్‌టి అభివృద్ధి,సంక్షేమశాఖల అధికారులు, కులసంఘాల నాయకులతో ల్యాండ్,అట్రాసిటికేసులలో పురోగతి, ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీకేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవచూపాలన్నారు.ఎస్సీ,ఎస్టీలు,ఇతర అణగారినవర్గాలప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధికమిటీలను ఎంత మాత్రం ఉపేక్షించబోమని, అలాంటివారిపై కఠినచర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సిపిలకు సూచించారు.పోలీస్‌స్టేషన్లలో ప్రెండ్లీపోలీసింగ్ విధానం పక్కాగా అమలుజరిగేలా చూడాలని, ప్రతినెల రోజులకు ఒకసారి ఎస్సీ,ఎస్టీల సమస్యలపై అధికారులు సమీక్షాసమావేశం నిర్వహించేలా చర్యలుచేపట్టాలని, భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీచేయించి ఎస్సీ,ఎస్టీలకు న్యాయంజరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసమీక్షలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామారావు, గిరిజనసంక్షేమశాఖ అధికారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైర్లదొంగలపై చర్యలు తీసుకోవాలి

-వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు శ్రీనునాయక్

షాద్‌నగర్, మార్చి 1, ప్రభాతవార్త: ఫరూఖ్‌నగర్ మండలం కడియాలకుంటతండాలో గురువారంరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయపొలాలవద్ద పదిమందిరైతుల బోరుబావులదగ్గరనుండి కేబుల్‌వైర్లను దొంగిలించారని, వారినిపట్టుకొని శిక్షించాలని,రాత్రివేళల్లో పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు శ్రీను నాయక్ షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌ను కోరారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త: రైలుకింద పడి ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న స ంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సి నగర్ రైల్వేగేట్‌సమీపంలో ఉదయం రైలుపట్టాలపై ఓగుర్తు తెలియని వ్యక్తిశవం ఉందని సమాచారంరావడంతో సికింద్రాబాద్ జిఆర్‌పి పోలీసులు ఘటనాస్థలానికిచేరుకొని పరిశీలించారు. మృతుడు 30నుంచి 35సంవత్సరాల వయస్సు కల్గి ఉంటాడని, చాతిపై పుట్టుమచ్చ ఉందని తెలిపారు.

అధిక వడ్డీల పేరుతో కుచ్చుటోపి

-ప్రభుత్వ ఉపాధ్యాయుడి నిర్వాకం
-భార్యాభర్తల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు
-బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయండి

ఆమనగల్లు, మార్చి 1, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రజలకు అధికవడ్డీ, చిట్టీలపేరుతో ఆశచూపి కోట్ల రూపాయలుసేకరించి చివరికి కుచ్చుటోపీ పెట్టడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసి నిందితులను రిమాండ్‌కు తరలించిన సంఘటన జరిగింది. కేసుకు సంబంధించిన వివరాలను ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ వెల్లడించారు. పట్టణానికిచెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాలాది కిషోర్, అతని భార్య శ్రీలక్ష్మి కలిసి అనధికారికంగా చిట్టీలు, అధికవడ్డీలపేరుతో అమాయక జనాన్ని బురిడీ కొట్టించారు. వీళ్ళు చిట్టీల వ్యాపారం చేస్తూ, చిట్టీ వేసినవారికి తిరిగి డబ్బులు చెల్లించకుండా డబ్బులను తిరిగి డిపాజిట్లరూపంలో వారివద్దే ఉంచు కొని అధికవడ్డీ ఇస్తామని నమ్మించి వారికి ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. చాలాకాలం నుండి డబ్బులు తిరిగి వారికి ఇవ్వకపోవడంతో బాధితులు చివరికి పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి పాలాది కిషోర్, శ్రీలక్ష్మిని శనివారం అరెస్టుచేసి రిమాండ్‌కి తర లించడం జరిగిందని వివరించారు. కాగా విచారణలో వారిద్దరుకలిసి దాదాపు కోటిరూపాయలుపైనే మోసంచేసినట్లు ఒప్పుకున్నారు.వీరికి డబ్బులిచ్చి లేదా చిట్టీలు వేసిన ఎవరైనా బాధితులున్నట్లయితే ఆమనగల్లు పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని సిఐ ప్రమోద్‌కుమార్, ఎస్సై బి.వెంకటేశ్‌లు తెలిపారు.

మేడ్చల్ కట్టమైసమ్మ ఆలయంలో చోరీ

మేడ్చల్, మార్చి 1, ప్రభాతవార్త:
ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకిపాల్పడి బంగారు,వెండి ఆభరణాలు,నగదును దోచుకెళ్లిన సంఘటన మేడ్చల్‌లో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలప్రకారం మేడ్చల్‌పట్టణంలోని తుమ్మచెరువుకట్టపైన ఉన్న కట్టమైసమ్మ ఆలయంలో చోరీజరిగింది. శుక్రవారంరాత్రి ఆలయానికి పూజారి తాళంవేసి వెళ్లి శనివారం ఉదయంవచ్చి చూడగా ఆలయతాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లిచూడగా గర్భగుడిలో తులం విలువగల అమ్మవారి బంగారుగొలుసు,పుస్తె,ముక్కుపుడక,వెండిమెట్టెలు, వార్షికోత్స వంరోజు వచ్చిన రూ.10వేలనగదు, సౌండ్‌సిస్టంను ఎత్తుకెళ్లారు. కాగా ఈవిషయమై గుడి నిర్వహకులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు.

భవనాలను కూల్చివేస్తున్న జెసిబి వాహనం

తిరిగి ప్రారంభమైన రోడ్డు విస్తరణ

ఆమనగల్లు, మార్చి 1, ప్రభాతవార్త:
ఆమనగల్లు పట్టణంలో మాడుగుల రోడ్డు విస్తరణలో ఎదురైన అవరోధాలు తొలగిపోయాయి. శనివారం అధికారులు తిరిగి రోడ్డువెడల్పు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపించి విస్తరణకు కలిగిన సమస్యలకు సామరస్యంగా పరిష్కారం చూప

విద్యార్థులకు సైన్స్‌ఫేర్ ఎంతో అవసరం : ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట,మార్చి 1 ప్రభాతవార్త: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, మేదా శక్తిని వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శనివారం గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించారు.

1వ వార్డు బాపూజీ నగర్‌లో . . .

కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని అశోక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 5వ ఎడిషన్ ప్రాపర్టీ షోను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రారంభించారు.

అంబర్‌పేటలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త

అంబర్‌పేటలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సేవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కుట్టుమిషన్‌కు పూజలు నిర్వహించారు. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ డిఐ మల్లీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై పలువురు టైలర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త చందర్ పాల్ బాబా తదితరులు పాల్గొన్నారు.

సరోజ్ కుమార్‌ను సన్మానించిన శ్రవణ్ కుమార్

పేట్ బషీరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సరోజ్ కుమార్ కాలె (ఐ క్లీన్) ఇంటర్ గ్రేటెడ్ క్లినోరమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్‌గా పనిచేసే రిటైర్మెంట్ అయిన సందర్భమును పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ అభినందించి, వారిని సన్మానించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు పనిచేసే రిటైర్మెంట్ పొందుతున్న సరోజ్ కుమార్‌కి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆర్థిక అభివృద్ధి మనస్ఫూర్తిని కల్పించాలని ఆ భగవంతున్ని ఈ సందర్భంగా కోరారు.

రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్రమైంది

-ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహాలను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: రంజాన్ మాసం ముస్లిం సోదరలకు అతి పవిత్రమైందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మసీదులు ఉండే ప్రాంతాలతో పాటు ముస్లీంలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఎటువంటి ఇబ్బందులుకలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముస్లింసోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే ఉపవాసాలు చేపట్టిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అశోక్ నగర్లోని బైట్ ఫుడ్ స్క్వేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాలీమ్ స్టాల్ ను ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహలు ప్రాంభించారు. రంజాన్ మాస ప్రారంభమైన సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహలును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరలకు అతి పవిత్రమైందని అన్నారు. రంజాన్ మసంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులో సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యమంలో నిర్వాహకుడు జావిద్, ప్రకాశ్ , బిఆర్ఎస్ నాయకుడు శ్యామ్ యాదవ్,. తదితరలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర

యూసుఫ్‌గూడ, మార్చి 1, ప్రభాతవార్త

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం, సున్నం చెరువు పార్కు, వాటర్ ట్యాంకు పార్కు, ఉమెన్స్ పార్కు, అబ్దుల్ కలాం పార్కు, ఆర్‌కె సోసైటీ బస్తీ దవాఖానా, రాజీవ్‌గాంధీనగర్, సబ్దార్‌నగర్ బస్తీలలో స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా స్థానికంగా ప్రజలు ఎందుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌ల బస్తీల కాలనీలలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డియి శంకరయ్య, ఏయి రంజిత్, డివిజన్ ఎమ్‌బీఆర్ఎస్ లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జాహేద్ షరీఫ్, జ్ఞానేశ్వర్, కొండం సంపత్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సయ్యద్ రియాజ్, అబ్దుల్ హమీద్, మాదవాచారి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ముత్యాల దుర్గ, మనెమ్మ, పాల్గొన్నారు.

భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

-మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

ఆత్మాపూర్ మార్చి1,ప్రభాతవార్త :

మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ నేతాజీ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, "విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం ఎంతో ఆనందదాయకం. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి. మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బాలు కృష్ణ మాట్లాడుతూ, "విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే అంకితభావంతో చదవాలి. ఈ తరహా కార్యక్రమాలు వారికి పెద్ద ఉత్సాహాన్నిస్తాయి" అన్నారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, వారి అభ్యున్నతికి తోడ్పడుతున్న నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, కొంపెల్లి జగదిష్ , రమేష్ రెడ్డి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదుమ్ము ఇతర విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పార్కు స్థలంను కబ్జా నుంచి విడిపించాలని ఎమ్మెల్యేకు వినతి

- రూ.30.లక్షలు పెట్టి పార్కును అభివృద్ధి చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే స్పందన పట్ల కాలనీ వాసులు సంతోషం

పార్కు స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, కాలనీ వాసుల దృశ్యం

నార్సింగి, మార్చి 1 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని కబ్జా చెర నుంచి విడిపించాలని మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, కాలనీ వాసులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో శిశుమందిర్ పాఠశాల సమీపంలో భవానీ నగర్ కాలనీని ఏర్పాటు చేశారని, వెంచర్ చేసిన సమయంలో దేవాలయానికి, పార్కుకు, ఓపెన్ స్పేస్‌కు అని మూడు ప్రాంతాలను వదిలిపెట్టారని వివరించారు. ఇప్పుడు భూముల ధరలు భారీగా పెరుగడంతో పార్కుకు కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఇతరులకు అమ్మివేశారని పేర్కొన్నారు. దీంతో స్థానిక కాలనీ వాసులు అందరూ కలిసి అడ్డుకునే ప్రయత్నం చేసినా సదరు కబ్జాదారులు వినలేదని, దీంతో పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ కాలనీ ప్రతినిధులు నన్ను సంప్రదించారని వివరించారు. నేను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు పార్కు కబ్జా భాగోతం తెలిపేందుకు కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వినతిపత్రం చదివిన తరువాత ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పార్కు స్థలంను కాపాడి తీరుతామని కాలనీ వాసులకు హామీ నిచ్చారు. వెంటనే బండ్లగూడ కార్పోరేషన్ కమీషనర్‌కు ఫోన్ చేసి భవానీ కాలనీలో ఉన్న పార్కు స్థలంను రూ.30.లక్షల వరకు ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని, కాలనీ వాసులందరికి ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల భవానీ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందించే గుణం ఉండడం వల్లనే ప్రకాశ్‌గౌడ్ వరుసగా నాలుగో మారు విజయం సాధించారని, ఐదో సారి కూడా ఆయననే గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు చేసిన సహకారం మరువబోమని ఇద్దరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు. వెంచర్లలో వదిలేసిన ఖాళీ స్థలాలు, పార్కు స్థలాలను కబ్జా చేసేందుకు యత్నించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సాగర్‌గౌడ్ కోరారు.

పాషా కాలనీ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

- రూ.లక్ష ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

- అండగా ఉంటామని భరోసా ఇచ్చిన నాయకులు

పాషా కాలనీ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరుల దృశ్యం

నార్సింగి, మార్చి 1 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పాషా కాలనీ అగ్ని ప్రమాద బాధితులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పరామర్శించారు. ఒకే కుటుంభంలో ముగ్గురు దుర్మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులంతా షాక్‌లో ఉన్నారు. శనివారం బాధితుల ఇంటికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు వచ్చి ధైర్యంగా ఉండాలని, మీకు అండగా ఉంటామని హామీనిచ్చారు. రూ.లక్ష ఆర్థిక సహాయం కూడా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాద ఘటనలో మీ కుటుంబ సభ్యులు ముగ్గురు మృతి చెందడం మమ్ములను కలిచి వేసిందన్నారు. మీ కుటుంభాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే స్పష్టమైన హామీనిచ్చారు. తాళ్లు, నిచ్చెనల సహాయంతో స్థానిక ప్రజలు సాహసం చేసి పై అంతస్థులో ఉన్న వారిని కాపాడిన తీరు ఆకట్టుకుందన్నారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇరుగు, పొరుగు ప్రజలు మరింత వేగంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తరపున మీకు సహాయం అందేలా నావంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంభాన్ని పరామర్శించిన వారిలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణగౌడ్, మణికొండ మాజీ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, సీనియర్ నేతలు అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, బషీర్, బుద్దోలు శ్రీరాములు, వసంత్ కుమార్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

భయం వీడి..పట్టుదలతో చదవాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-షేక్‌పేట్ ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో "రాత్రి బస"

-విద్యార్థులతో ఇష్టాగోష్టి..స్టడీ అవర్స్ పరిశీలన

విద్యార్థులతో కలిసి నిద్రిస్తున్న కలెక్టర్

హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:

పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఈమేరకు శుక్రవారం రాత్రి షేక్ పేట్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. గత సంవత్సరం లాగానే ఎస్ఎస్‌సి ఇంటర్మీడియట్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలన్నారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ ఇష్టా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారు. వంటలను అందించ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యరకమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాలస్వామి,అధ్యాపకులు వి. పాండు, వెంకట నారాయణ, త్రిపాటి, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

షియా ముస్లింలకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలి

-షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఇదాయత్ అలీమీర్జా తదితరులు

హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:

షియా ముస్లింలకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలని షియా సివిల్ కౌనిల్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు ఇదాయత్ అలీ మీర్జా.. మాట్లాడుతూ హైదరాబాదులో షియా ముస్లింలు దాదాపు 12 లక్షల మంది ఉన్నారని కానీ తమ సామాజిక వర్గం నుంచి రాజకీయంగా ఎలాంటి ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రభుత్వం కల్పించే రిజర్వేషన్లు సైతం ఒక వర్గానికి చెందినవారే లబ్ది పొందుతున్నారని అన్నారు..గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి షియా ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని, వివిధ పదవుల్లో అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం తమ కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యాసంస్థల నెలకొల్పడానికి స్థలాన్ని కేటాయించాలన్నారు. అలాగే హుస్సేనీ భవన్ నిర్మించాలని.. అంతే కాకుండా షియా వర్గానికి సంబంధించి మసీదులు, అశుర్ ఖానాలు , గ్రేవ్ యార్డ్స్ పునరుద్ధరించి తమ భూములను పరిరక్షించాలని కోరారు. ఈసమావేశంలో సంస్థ చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జా, సీఈఓ షకీల్ హైదర్, కన్వీనర్ హైదర్ రజా నక్వీ, రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ హుస్సేన్, ,అధికార ప్రతినిధి అక్బర్ అలీ మీర్జా, ఉపాధ్యక్షుడు ఆబిద్ హుస్సేన్, సయ్యద్ అజ్గర్ అలీ ఖాన్, షబ్బీర్ హసన్ ఖాన్, హసన్ అలీ ఖాన్ ,అహ్మద్ సయ్యద్ హుస్సేన్, ఆసన్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

జివొ నెంబరు 550 ప్రకారం మెడికల్ పిజీ సీట్లు బిసిలకు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జస్టీస్ వి.ఈశ్వరయ్య. చిత్రంలో చిరంజీవులు, శ్రీనివాస్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: జివొ నెంబరు 550 ప్రకారం బిసి విద్యార్థులకు మెడికల్ సీట్లు కేటాయించకుండా పాలకులు కుట్ర చేస్తున్నారని ఆల్ ఇండియా బిసి ఫెడరేషన్ ఛైర్మన్ జస్టీస్ వి.ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శనివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు విశ్రాంత ఐఎఎస్ అధికారి చిరంజీవులతో కలిసి మాట్లాడుతూ ప్రతి ఏడాది 300 మంది బిసి విద్యార్థులకు మెడికల్ పిజీ సీట్లు దక్కటం లేదని, 2014 నుంచి ఇలాగే కొనసాగుతున్నదని, ప్రక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్నా తెలంగాణలో అమలు జరగకపోవడం దారుణమన్నారు. ఓపెన్ కేటగిరిలో ఎవరు ఎక్కువగా డబ్బులు ఇస్తున్నారో వారికే సీట్లు కేటాయిస్తున్నారని, మెరిట్‌ను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మెరిట్ ఆధారంగా ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికి తెలంగాణలో అమలు జరగడం లేదని, దీంతో బిసి వైద్యులు స్పెషలిస్టులు కాకుండా మిగిలిపోతున్నారని, అంతేకాకుండా వారు నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నామన్నారు. ప్రభుత్వం 48 గంటల్లోగా 550 జివొ అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయకపోతే సహించేది లేదని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలతో కలిసి ఒక భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఆపైన జరిగే పరిణామాలు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.బి.విజయభాస్కర్ తదితరులు పాల్గొనా న్నారు.

మాదిగ అమరవీరులకు పలువురి నేతల నివాళి

నార్సింగిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమర వీరులకు జోహార్లు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దృశ్యం

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న ముక్కెర్ల లాలయ్య

నార్సింగి, మార్చి 1 ప్రభాతవార్త : తరతరాలుగా మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై అలుపెరుగని పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలు చేసిన "మాదిగ అమర వీరులకు" నార్సింగి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు జోహార్లు అర్పించారు. ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెద్దపులి శంకర్ నాయకత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ, ఎమ్మార్పీఎస్ గండిపేట మండల ఇంచార్జి పి.గణేష్‌లు మాట్లాడుతూ సమాజ సేవలో కొన్ని శతాబ్దాల పాటు మాదిగలు పాల్గొన్నారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల నుంచి మాదిగల రిజర్వేషన్‌ల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరేందర్, దేవదాస్, రాఖేష్, బిక్షపతి, గోపాల్, రవీందర్, పోచయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలంరాయిలోని

కంటోన్మెంట్,మార్చి 1 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘ ఉద్యమాలు చేపట్టి అసువులు బాసిన మాదిగ అమర వీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు పరశ రామ్ మాదిగ,మంద మధుకర్ మాదిగలు తెలిపారు. మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాలంరాయిలోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు బ్యాగరి నర్సింహా, ప్రవీన్, మధు,గిరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో

నిజాంపేట్, మార్చి 1, ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల పోరాటం మరువలేనిదని మాదిగ జర్నలిస్టు ఫోరం సీనియర్ నాయకులు ముక్కెర్ల లాలయ్య అన్నారు. మార్చి 01 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి నగర్లో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మెడ సంజీవ, మేడ శ్రీనివాస్, గణేష్, రాజు, చంద్రయ్య, ఉప్పలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

క్రీడారంగం అభివృద్ధిలో స్పోర్ట్స్ జర్నలిస్టుల పాత్ర కీలకం

-హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్

డైరీ ఆవిష్కరిస్తున్న సి.వి ఆనంద్, సునీల్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్,సంజయ్ తదితరులు

హైదరాబాద్,మార్చి1,ప్రభాతవార్త:

క్రీడా రంగం అభివృద్ధిలో స్పోర్ట్స్ జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. ఆయా ఆటల్లో క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రీడా పాత్రికేయులు కృషి ఎనలేనిదని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జాట్) 2025 డైరీని సీవీ ఆనంద్‌కు ఆయన కార్యాలయంలో సంఘం ప్రతినిధులు బహుకరించారు. ఈ ఏడాదికి సంబంధించిన ముఖ్యమైన క్రీడలు, రాష్ట్ర క్రీడా సంఘాలతో కూడిన సమాచారంతో డైరీని రూపొందించిన ఎస్‌జాట్ బృందాన్ని సీవీ ఆనంద్ అభినందించారు. క్రీడాకారులు, క్రీడా పాత్రికేయుల కోసం ఎస్‌జాట్ నిర్వహించబోయే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా సీవీ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జాట్ అధ్యక్షుడు ఆర్.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ దాస్ ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్.బి సంజయ్, సంయుక్త కార్యదర్శి సీహెచ్.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు జి.సునీల్ గౌడ్, ఎం.మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని స్థానాల్లో ఆర్‌పిఐ పోటీ

పద్మకు నియామక పత్రాన్ని అందిస్తున్న శివనాగేశ్వర్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామ, మండల, పట్టణ, నగర, జిల్లాల్లో ఆర్‌పిఐ (అత్వాలే)ను బలోపేతం చేస్తామని, ఇందుకోసం సభ్యాత్వాన్ని వేగవంతం చేస్తామని భారత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆర్‌పిఐ రా

ఉచిత వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

వైద్య శిబిరంలో బాలుని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యానికి ముందు నిలిచిన లెన్స్ ఆసుపత్రి ఉచిత సేవలు అందించిన వైద్య బృందానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్తూర్ మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో లిమ్స్ ఆసుపత్రి, బిగ్ టీవీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కూడా డాక్టర్ల వద్ద వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో అనేకమంది గ్రామస్థులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. లిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం రోగులకు అవసరమైన మందులు కూడా పంపిణీ చేసింది. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు లిమ్స్ ఆసుపత్రి వారికి వైద్య శిబిరానికి సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్, రవికుమార్‌గుప్తా,అంబటిప్రభాకర్, చిలకమర్రి నరసింహ, వైద్య బృందం ఉన్నారు.

సిసి కెమెరాలతో అసాంఘిక కార్యకలపాలకు చెక్

సిసి కెమెరా ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :సిసి కెమెరాలు ఏర్పాటుతో అసాంఘిక కార్యకలపాలకు చెక్ పెట్టవచ్చని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, బాతుక దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ కొత్తూర్‌తండాలోని ఆంజనేయస్వామి ఆలయంలో బిఆర్ఎస్ యువ నాయకుడు రవినాయక్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీని వాస్‌గౌడ్, బాతుక దేవేందర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాకొత్తూర్ఎస్సై జి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తూర్ మున్సిపాలిటీలో ఆల యాల్లో సిసి కెవె ఎరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఒక్క సిసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దీనివల్ల నేర నియంత్రణ చేయ ఎవచ్చని తెలిపారు. అలాగే ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో సోమ్లానాయక్, జె.కృష్ణయ్య, బండికృష్ణ, రాజేందర్, సిటీ కేబుల్ వెంకటేష్, గోపాల్‌నాయక్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, దేవ్లనాయక్, శ్రీనునాయక్, బాలునాయక్, బండి సాయి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైభవంగా శివ పార్వతుల కళ్యాణం!

పాల్గొన్న ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్‌దంపతులు

నందిగామ మార్చ్1 ప్రభాతవార్త ..నందిగామ మండలం వెంకమ్మగూడలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ పూజారి వీరేశం, అధ్యక్షుడు ధరూర్ సతీష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన స్వామి వారి కళ్యాణం కమనీయంగా, రమనీయంగా, వైభవోపేతంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినంలో జరిగిన కళ్యాణ ఉత్సవాలు లోక కళ్యాణానికి దిక్సూచి అన్నారు. శివయ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు బుయ్యని వీరేందర్ గౌడ్, మంకాల శ్రీశైలం, సాములయ్య, గుండాల వేణుగోపాల్, రాయికల్ శ్రీనివాస్, బండ మల్లేష్, శ్రీనివాస్, మీసేవ నర్సింలు, వడ్డే శ్రీను, కొమ్ము కృష్ణ, దేవల్లె కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, జె శ్రీశైలం, కావలి కృష్ణ,జాలగూడెం రాజు, బుగ్గ నరసింహులు, బుగ్గ శ్రవణ్, కూతురు పాండు, రాజశేఖర్, నీరటి రవీందర్, నవపేట్ రవీందర్ ,రంగాపూర్ జ్ఞానేశ్వర్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

-ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైనా మసీదులు

ధారూరు,మార్చి 01, ప్రభాతవార్త: రంజాన్ మాసం ముస్లిం-లకు అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నో రెట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసం. భగవత్ ఆశీస్సులు అందించే పవిత్ర రంజాన్ కోసం ముస్లింలు సంవతరమంతా ఎదురు చూస్తుంటారు. మండల వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనల కోసం మసీదులు ముస్తాబయ్యాయి. నేటి నుంచి ఉపవాస దీక్షలు మొదలయ్యాయి. రోజా (ఉపవాస దీక్ష) పాటించే ముస్లింలు నమాజ్ కు మొదటి ప్రాధాన్యతనిస్తారు. సూర్యోదయానికి ముందు(సహర్) ంచి సూర్యాస్తమయం(ఇఫ్తార్) వరకు ఉపవాసదీక్షలు పాటిస్తారు. రోజుకు ఐదుపూటల నమాజు చేస్తారు. దీనికి అదనంగా రాత్రి 8.30 నుంచి 10గంటల వరకు సాగే 'తరావీహ్' నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు. రంజాన్ మాసాన్ని దివ్యఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారు. ఈ నెలలో 'సఫిల్' చదివితే 'ఫరజ్' చదివినంతగా... అంటే 70సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయి. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యతనిస్తారు. ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70 రెట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకం. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలని నియమం.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

ధారూరు,మార్చి 01, ప్రభాతవార్త: మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన ఆనంద్ కు (28), నాలుగు సంవత్సరాల క్రితం కుమ్మరపల్లి గ్రామానికి చెందిన మనీలాతో వివాహమైంది. వీరికి ఒక కూతురు ఉంది. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు గొడవపడి మనీల తన పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటినుంచి ఆనంద్ మద్యానికి బానిస అయ్యాడు. తన భార్య ఇంటికి రావడం లేదని మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి తల్లి మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిత తెలిపారు.

నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

నిష్టతో రంజాన్ ఉపవాస దీక్షలు..ముస్తాబైన మసీదులు

దుద్యాల్,మార్చి 01,ప్రభాతవార్త: ఉపవాస దీక్షలో భాగంగా సూర్యోదయానికి ముందు పానీయాలు తీసుకుని సూర్యాస్తమయం తర్వాత ప్రార్థన చేసిన అనంతరం తిరిగి ఆహారం తీసుకుంటారు. ఈ మధ్యలో లాలాజలం కూడా జీర్ణాశయంలోని పోనివ్వకుండా జాగ్రత్త పడతారు. ఈసారి ఎండల్లోనే ఉపవాస దీక్షలు జరుగనున్నాయి. చంద్రమాసాన్ని అనుసరించి ఇస్లాం క్యాలెండర్ ప్రకారం రంజాన్ ను లెక్కిస్తారు. అందుకే నెలవంక కనిపించిన వెంటనే రంజాన్ ప్రారంభమవుతుంది. రంజాన్ సందర్భంగా ముస్లింలు నెల రోజులు నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తారు. వేకువ జామున స్నానాలు ముగించుకొని ఆహారం తీసుకుంటారు. తర్వాత ఫజర్ నమాజ్ చేసి ఉపవాస దీక్షలు మొదలు పెడతారు. రోజంతా ఉపవాసం ఉండి రాత్రి మగ్రిబ్ నమాజ్ ముందు ఖర్జూరాలతో దీక్షను విరమిస్తారు. రోజుకు ఐదుసార్లు భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తారు. కాగా రంజాన్ సందర్భంగా మసీదులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

దానధర్మాలకు ప్రాధాన్యం..

రంజాన్ మాసంలో పేదలకు తమకు తోచిన సాయం చేస్తారు. ఈ మాసంలో పేదలకు డబ్బులు, ఆహారం, దుస్తులు, ఇతరత్రా సామాగ్రిని అందిస్తారు. తాము అర్జించిన ఆదాయంలో కొంత మేరకు పేదలను ఆదుకోవడానికి వినియోగిస్తారు. దీనిని జకాత్ అంటారు. అభాగ్యులకు పండుగ సందర్భంగా రోజాలో ఉన్న వారికి పండ్లు, ఫలహారాలు సమకూర్చుతారు. రంజాన్ నెల అనగానే రుచికరమైన హలీం అందరికీ జ్ఞాపకం వస్తుంది. ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలు పొట్టేలు మాంసం, చికెన్ తో చేసే హలీం తినేందుకు ఆసక్తి చూపుతారు. ఉపవాస దీక్షతో శక్తిని కోల్పోయిన దీక్షదారుల్లో హలీం శక్తిని నింపుతుందని భావిస్తారు. హలీం ను హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ఆరగిస్తారు.

ఇఫ్తార్ జోరు..

రంజాన్ నెల అనగానే ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షల తరువాత జ్ఞాపకం వచ్చేది ఇఫ్తార్ విందులే. రంజాన్ లో ఉపవాస దీక్ష చేసిన ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడానికి భక్తులు పోటీ పడుతారు. సాయంత్రం ప్రార్థనలు చేసి ఉపవాస దీక్ష విరమించిన వారికి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంలో ముస్లింలతో పాటు హిందువులు ముందుంటారు. కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి గంగాజమున తెహజీబ్ ం గుర్తుకు తెస్తారు. ఇఫ్తార్ తర్వాత మసీదుల్లో తరావీహ్ ప్రార్థనలు జరుగుతాయి.

-దైవ చింతనలో గడపాలి ః మౌలానా అబ్దుల్ జావీద్

రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం దైవ చింతనలో గడపాలి. రోజు నమాజ్ కచ్చితంగా ఆచరించాలి. ఉపవాసాలు చేసేవారు. వ్యసనాలకు దూరంగా ఉండాలి. రంజాన్ ను పవిత్రంగా కొలుస్తారు. ముస్లింలు రంజాన్ ను పవిత్రంగా కొలుస్తారు. ఐదుసార్లు నమాజు, రెండు సార్లు ప్రత్యేక ప్రార్థనలు చేయాల్సి ఉంటుంది. ఖురాన్ పఠనానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పూర్తిగా నిష్ఠతో రంజాన్ ప్రాముఖ్యతను అందరూ విధిగా పాటించాలి. పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాలు అందరూ విజయవంతంగా పూర్తి చేయాలి.

విద్యుత్ కాంతులతో ముస్తాబు అయిన మస్జిద్

కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతం

డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

షాద్‌నగర్,ప్రభాతవార్త,మార్చి 01: తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గత 11 రోజులుగా ప్రభుత్వ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కంటిచూపు లోపాలున విద్యార్థులకు కంటి వైద్యులతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం పూర్తయ్యిందని తెలిపారు. మొత్తం 358 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, వారి కంటిచూపు లోపాలకు అనుగుణంగా కంటి అద్దాలు అందజేస్తామని తెలిపారు. శంషాబాద్, మహేశ్వరం, ఆమనగల్లు, షాద్‌నగర్ డివిజన్‌లకు చెందిన ఆర్‌బీఎస్‌కే వైద్యులు, సిబ్బంది ఎంతగానో సహకరించాని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రభుత్వం అందించే గుడ్‌డే బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి సూపరింటెండెంట్ విష్ణువర్ధన్, డాక్టర్ మాధవి లత, ఆర్‌బీఎన్‌కె వైద్యులు విజయలక్ష్మి, బర్కతుల్లా, ప్రియాంక, సానా, శ్రీకాంత్, ఉజ్వల, రాగిణి, కార్తీక్, సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, కంటి వైద్యులు సౌజన్య, పద్మలత, పుష్పలత, ఆప్తమాలజిస్టులు రమేష్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఫార్మసిస్టులు లోకనాథ్, అన్నపూర్ణ, ఆర్మిని, చిరంజీవి, ఏఎన్ఎంలు సునీత, జ్యోతి, విజయలక్ష్మి, అనిత, ఎల్లి కంప్యూటర్ ఝాన్సీ, విజయ, రవికుమార్, గౌస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా రేషన్‌బియ్యం సరఫరా

దౌల్తాబాద్,మార్చి 01,ప్రభాతవార్త:నిరుపేదలకు అందవలసినటువంటి రెషన్ బియ్యాన్ని కొంతమంది మండలానికి చెందిన అక్రమవ్యాపారులు ఇష్టాం ాజ్యంగా ఇతర ప్రాంతాలకు సరఫరచేస్తున్నారు. మండల పరిదిలోని ఈర్లపల్లి, దేవర్‌ఫస్లవాద్, గోకఫస్లవాద్,దౌల్తాబాద్,అంతారం తదితర గ్రామాలలో కొంతమంది అక్రమవ్యాపారులు రెషన్‌బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు సరఫర చేస్తున్నారు. ఇంతజరుగుతున్నాసంబందిత అది కారులు మాత్రం ఇట్టివిశయాన్ని పట్టించుకోకుండా అటువైపు కన్నెత్తికూడ చూడటంలేదని పలు వురి అబిప్రాయం. నిరుపేదలకు అందవలసినటువంటి ఉచితరెషన ్బియ్యం కొంతమంది అక్రమవ్యాపారుల వల్ల నిరుపేదలు నష్ట పోతున్నారు. ప్రజలు ఎవరు లేని సమయంలో రాత్రివేలల్లో వ్యాపారులు ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యంసరఫరచేస్తున్నారు. ఈదందా ఎన్నో సంవత్సరాల నుండి కోన సాగుతున్నా అధికారులెవ్వరుకూడ పట్టించుకోవడంలేదు. ్ంషన్‌బియ్యం అక్రమరవాణానుఅరికట్టేందుకు అధికారు లెవ్వరుకూడ చర్యలు తీసుకోక పోవడంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇప్పటికైన సంబందిత ఉన్నతస్థాయి అధికారులలు స్పందించి అక్రమ రేషన్‌బియ్యం సరఫరను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

భార్య భర్తల మధ్య గొడవ

తోసెడయంతో భార్యకు గాయాలు పరిస్థితి విషమించి భార్య మృతి

పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త: భార్య భర్తల మధ్య జరిగిన గొడవలో భర్త భార్యను బలంగా తోసెడయంతో ఆమేకు తీవ్ర గాయాలయ్యాయి, ఆమేను సుపత్రికిచికిత్స కోసం తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈ సంఘటన పెద్దేముల్ మండలం హన్మాపూర్‌గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..హన్మాపూర్ గ్రామానికి చెందిన పసులోది ప్రవీన్, కల్పనలు భార్యభర్తలు, వారిద్దరి మధ్య తరచు గొడవలు జరుగుతుండేవి, అదనప కట్నం కోసం ప్రవీన్ భార్యను పలుమార్లు వేదించసాగాడు. ఈ మేరకు శుక్రవారం కూడా భార్యభర్తల మధ్య గొడవ జరిగితోపులాటలో ప్రవీన్ తన భార్య కల్పనను బలంగా తోసెడయంతో ఆమేకు తీవ్ర గాయాలు అయ్యాయి.

ఆమేను వైద్య చికిత్స కోసం తాండూరు జిల్లా ఆసుపత్రికితరలించగా మృతిచెందింది. తన కూతురు చావుకు తన అల్లుడే కారణమని, అందుకు అతడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి తండ్రి లింగంపల్లి నాగప్పపోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవం

ఆవిర్భావదినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న ఎంఐఎంపార్టీ నాయకులు,కార్యకర్తలు

కొడంగల్,మార్చి 01,ప్రభాతవార్త: ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవవేడుకలను ఆ పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌బీ. గుల్షన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా కొడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎంఐఎం పార్టీజెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీ. గుల్షన్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంఐఎం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సర్తజ్ హుస్సేన్, షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజర్, ఎండీ. ఆబీద్, సుల్తాన్ సైఫాన్, నిసార్ బేగ్, ఎండీ. షానావాజ్ హుస్సేన్, షేక్ అహ్మద్, ఎండీ. అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళి

తలకొండపల్లి మార్చి 01;ప్రభాతవార్త ; తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం ఆధ్వర్యంలో మోనం పాటించి...ఎస్సీ వర్గీకరణలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవసందర్భంగా మాదిగమృత వీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిది పోతుగంటి కృష్ణ మాదిగ ,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, మండల అధ్యక్షులు తుడుం శీను మాదిగ సీనియర్‌నాయకులు పోతుగంటి కుమార్ మాదిగ గణేష్, కొప్పుయాదయ్య, నరసింహ,శేఖర్,గోపాల్,శ్రీశైలం, రజనీకాంత్, సురేష్, రాజు, శరత్, సంజీవ,ఉపేందర్ బాలస్వామి బాలస్వామి, మహేష్, ఎమ్మార్పీఎస్ అనుసంధాన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొక్కలు బాగా పెరిగేలా చూడండి

కొందుర్గు, ప్రభాతవార్త, మార్చి 01 : మొక్కలు బాగా పెరిగేలా చూడాలని మండలపంచాయతీ అధికారి విజయ్ కుమార్ పాల్ అన్నారు. శ ్నివారంమండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల్లో పిచ్చి మొక్కలు తొలగి ంచాలని పంచాయతీ కార్యదర్శి సురేఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తాళ్లపల్లి శ్రీను, జిల్లెల్ల రమేష్, కందుకముల భరత్ గౌడ్,పాల్గొన్నారు. నిరుపేదలకు అండగా ఎస్. నారాయన్‌రెడ్డి

అంత్యక్రియల కోసం రూ. 4 వేలు ఆర్థిక సహాయం

పెద్దేముల్, మార్చి1, ప్రభాతవార్త: నిరుపేదలకు అండగా ఉంటు వారికి ఆర్థిక సహాయం చేస్తు తన ఉదారతను చాటుకుంటున్న కోటపల్లి మార్కెట్ కమిటివైస్‌చైర్మెన్‌కు పలువురు అభినందనలు తెలుపు తున్నారు. పెద్దేముల్ మండలం రెగొండి గ్రామనికి చెందిన దండెగల్ల నర్సిములు అంత్యక్రియల కోసంఎఎంసివైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి రూ. 4వేలు ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ సందర్భంగా ఎస్. నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సిములు కుటుంబానికిప్రభుత్వం తరపున అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మైమూద్, లింగప్ప ఉన్నారు.

బుగ్గరామేశ్వర స్వామిఆలయాల అభివృద్ధికి కృషి

షాబాద్, మార్చి 01, ప్రభాతవార్త: ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భారత్ తో కలిసి శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో ప్రాచీనమైన పేరు ప్రఖ్యాతలు కలిగిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందులో భాగంగానే ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఉత్సవ సమయంలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఆలయ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టాలన్నారు. అందరి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తాంశ్రీ బుగ్గ రమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య.శ్రీ బుగ్గ రామేశ్వర ఆలయ నూతన కమిటీచైర్మన్ గా తనను నియమించినందుకు ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. గ్రామం నుండి ఆలయం వరకు పక్కా రహదారి అవసరం ఉందని, రహదారి ఏర్పాటుతోపాటు వీధి దీపాలు, తాగునీటి వసతి ఏర్పాట్లకు పెద్దలు సహకరించాలని ఆయన కోరారు. శ్రీ బుగ్గ రామేశ్వర ఆలయ నూతన కమిటీ సభ్యులు.. చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సభ్యులు సత్యనారాయణ, రాణి, సునీత, శ్రవణ్ కుమార్ లను ఆలయ కమిటీ పరిశీలకులు మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీసతీష్, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, డిసిసి ప్రధానకార్యదర్శి భార్గవరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, తమ్మలి రవీందర్, దేవర వెంకట్ రెడ్డి. ఆగిరెడ్డి, మధుసూదన్ గుప్తా, పెంటారెడ్డి, మాణయ్య, బర్ల యాదయ్య, సుభాష్ చంద్రబోస్, పార్టీ మండల వర్కింగ్ పెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు, మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప, యూత్ మండల అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, కేబుల్ రాజు, నాయకులు అస్కృత్పష ఆశ్వర్‌అలీ, లింగం, మాసయ్య, యాదగిరి, రవీం దర్ రెడ్డి, సురేందర్, ఈవో శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ లు బుచ్చయ్య, యాదగిరి, సత్యనారాయణ, సత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరాంరెడ్డి, నర్సింలుగౌడ్, కాంగ్రెస్ పార్టీ రామ కమిటీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, భార్గవ్ రామ్, పాల్గొన్నారు.

జనసేవకుడు.. సదర్‌శ్రీను ఔదార్యం

నందిగామ,మార్చి 01ప్రభభత వార్త అప్డేట్..: నందిగామ కు చెందిన సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్. గత కొన్ని ఏళ్లుగా గ్రామంలో ఉన్న వరామాంజనేయ స్వామి దేవాలయంలో పనిచేస్తున్న పురోహితులు, సిబ్బందికి జీతభత్యాలు లేక అల్లాడుతున్న నేపథ్యంలో గ్రామ పెద్దల కోరిక మేరకు జనవరి నెల జీతభత్యాలను శనివారం రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా సదరు శీను మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఊరు కోసం ఉడత భక్తిగా చేయూత నందించే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. నిన్న పాఠశాల విద్యార్థులకు పరీక్షా పరికరాలను అందజేయడం.. నేడు దేవాలయ పురోహితులకు, సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం పట్ల సదర్ శ్రీనును గ్రామ పెద్దలు శాలువ వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, జిల్లెల్ల బాల్ రెడ్డి, ఏకుల వెంకటయ్య ,దార లింగం, ప్రభయ్యలున్నారు.

IN THE COURT OF THE HON'BLE XV ADDL. DISTRICT JUDGE
RANGA REDDY DISTRICT :: AT IBRAHIMPATNAM
O.S.No. 87of 2024
(Old O.S. No. 597 of 2024)

Between:-
Smt.Perala Shanthi & another .. **Plaintiffs**

A N D

The Tahsildar, Hayathnagar,Mandal, R.R.District, at Hayathnagar, and others .. **Defendants**

To
All Concerned,

Please take notice that the above named Plaintiffs filed the above O.S. to declare them as absolute owners and possessors of suit schedule property, as well as to declare the Plaintiffs herein as Legal Heirs of late Perala Nagaraju, who died on 23-02-2024 and the matter is posted to **21-03-2025** for appearance and objections, if any, as such if any person/s is/are having any objections, they may appear before this Hon'ble court on **21-03-2025** at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

A-SCHEDULE PROPERTY: All that part and parcel of H.No.4-12-789, on Plot No.173, admeasuring 200 sq.yards or 167.23 sq.yards, having plinth area of 920 sq.feet with RCC in Sy.Nos.283/1 (283 Western Part), 284 (Part) & 285 (part) in Dwarakamai Nagar, Bagh Hayathnagar(M), R.R.District, and bounded by :- **North**: Plot No.172, **South:** Plot No.174, **East:** 25'.0" wide road, **West :** Plot No.180,

B-SCHEDULE PROPERTY: All that part and parcel of Open land bearing Unit No.A-2, admeasuring 2,390 square yards or 1998.24 sq.mtrs, A-Phase in Sy.No.279, dreak City-II, Sagar Block, situated at Khalsa Ibrahimpatan Village, and Revenue Mandal, Ranga Reddy District, and bounded by :- **North:** Neighbours Land, **South:**40' wide road, **East :** Street No.12 Extn. (40' wide road), **West :** Neighbours Land,

C-SCHEDULE PROPERTY: All that part and parcel of Open Unit No.QP-45 (east Part), admeasuring 1200 sq.yds, and Open Plot Uit No.QP-45 (west part), admeasuring 1200 sq.yds, total (Unit No.QP-45, admeasuring

పుణ్యక్షేత్రాల సందర్శనయాత్ర విజయవంతం

పుణ్యక్షేత్రాల సందర్శనలో షాద్‌నగర్ ఆర్యవైశ్యులు

షాద్‌నగర్, మార్చి 1, ప్రభాతవార్త:
షాద్‌నగర్ పట్టణానికిచెందిన పలువురు ఆర్యవైశ్య సోదరులు పుణ్యక్షేత్రాల సందర్శనయాత్రను విజయవంతంగా ముగించుకొని తిరిగి షాద్‌నగర్‌కు చేరుకున్నారు. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, కాశీ, గయా, బుద్ధగయా, తదితర పుణ్యక్షేత్రాలు సందర్శించి ప్రత్యేక పూజలు, మహాకుంభమేళా నదీ స్నానాలు ఆచరించినట్లు తెలిపారు. ఐదురోజులపాటు సాగిన ఈయాత్ర శనివారంతో ముగించుకొని పట్టణానికి చేరుకున్నట్లు వారు తెలిపారు. ఈ యాత్రలో ప్రముఖ వ్యాపారస్థులు దండు వాసు దంపతులు, పలబట్ల శివకుమార్, నాగిళ్ల భవానీప్రసాద్, రాచమల్ల సురేష్, డాక్టర్ జి.సురేష్, తాటిశెట్టి నవీన, పసుపుల రాజేందర్, ఎలుకుర్తి శ్రీనివాస్, పాలాది బుచ్చి రాములు, ధర్మపురం రామకృష్ణ, గుబ్బ స్వామిలతోపాటు మరో 42మంది ఈయాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.

ప్రజల కోసమే పోరాటం చేస్తా

-రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ యువనేత కార్తీక్‌రెడ్డి

శంషాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:
జీవితాంతం ప్రజాసేవ చేయడమే తనధ్యేయంగా పెట్టుకున్నామని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్రనాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి స్పష్టంచేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా రంగా రెడ్డిజిల్లా టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారికిసేవచేయడమే తనలక్ష్యమని స్పష్టంచేశారు. థాలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన తన అభిమానులను. పార్టీనాయకులు కార్యకర్తలను ఆయన అభినందించారు. టిఆర్ఎస్‌పార్టీపై గెలిచి అధికారపార్టీలోకి మారిన నియోజకవర్గాల్లో త్వరలోనే ఉప ఎన్నికలు రానున్నాయని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంనుండి తాను అభ్యర్థిగా పోటీచేయబోతున్నట్లు స్పష్టంచేశారు. ఓట్లువేసి గెలిపించిన కార్యకర్తలను ప్రజలనువదిలి అధికారం కోసం పార్టీ ఫిరాయించిన వారికి ప్రజలు బుద్ధిచెప్పాలని పేర్కొన్నారు. వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు మోహన్‌రావు. మాజీఎంపిపి ఏనుగు మురళీధర్ రెడ్డి, జయమ్మ శ్రీనివాస్, పెద్దషాపూర్ మాజీసర్పంచ్ దేవులపల్లి సత్య నారాయణగౌడ్, డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్, పార్టీనాయకులు కూచిరెడ్డి శంకర్‌రెడ్డి, కూచిరెడ్డి చక్రధర్‌రెడ్డి, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కొనమోల శ్రీనివాస్, గూడెపు అశోక్, వెంకటరెడ్డి, భానూరి శివశంకర్, జొన్నాడ రాఘవేందర్, రాజేంద్రనగర్, చేవెళ్ల, మహేశ్వరం తదితర ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నివిద్యల్లోనూ ప్రావీణ్యం సంపాదించాలి

-కెజిబివి స్పెషల్ ఆఫీసర్ దేవీకిషన్‌నాయక్

గెలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న స్పెషల్ ఆఫీసర్ దేవీకిషన్‌నాయక్

కుల్కచర్ల, మార్చి 1, ప్రభాతవార్త:
విద్యార్థులు విద్యార్థులు విద్యతోపాటు అన్ని కళారంగాల్లో ూ ప్రావీణ్యం సంపాదించాలని కెజిబివి స్పెషల్ ఆఫీసర్ దేవీకిషన్‌నాయక్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండలకేంద్రంలోని కెజిబివి పాఠశాలలో ఇటీవల నిర్వహించిన పాఠశాలస్థాయి డ్రాయింగ్‌పోటీల్లో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కళారంగాలు జ్ఞాపకశక్తిని సృజనాత్మక శక్తిని పెంచుతాయని కళారంగాల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కనబరుస్తూ విద్యతోపాటు సమానంగా ప్రావీణ్యం సంపాదిస్తే వారు ఉన్నతస్థానానికి చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుందని ఆమె అన్నారు. విద్యార్థులు విద్యార్థినులు ఏపాఠశాల అయినా ఇష్టంగాచదివి అత్యధికమార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. కళారంగాలు ఏవైనా, కరాటే కుంగ్‌ఫూ పోరాట విద్యలు, విద్యారంగంలో విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరచడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కెటిఆర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న నాయకులు

నవాబుపేట, మార్చి 1,ప్రభాతవార్త:
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దాతాపూర్‌గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిట్టిగిద్ద భోజిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కె.బాల్‌రాజ్, కురువరాములుయాదవ్, పి.సంగంరెడ్డి, చింతల అశోక్‌రెడ్డి, నరసింరెడ్డి, శనివారం బిఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రక్కనపెట్టి సొల్లు రాజకీయాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న ప్రభుత్వానికి నిరసనగా బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. అధినేత కెసిఆర్ నేతృత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, ఈనేపథ్యంలోనే పార్టీలోచేరామని అన్నారు. అనంతరం వీరితో పాటు పలువురు మండలనాయకులు సీనియర్‌నాయకుడు కార్తిక్‌రెడ్డిని మార్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, శాంతకుమార్, మానిక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అన్నింటినీ అమలు చేస్తాం

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 1, ప్రభాతవార్త:
గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినహామీలు తుచ తప్పకుండా దశలవారీగా నెరవేర్చుదామని, నిర్భయంగా చెప్పిందే చేసేందుకు కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని, చేయాల్సింది ఇంకా చాలా ఉందని, ప్రస్తుతం చేసిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఆరుహామీల్లో నాలుగు నెరవేర్చామని, మరో రెండుహామీలు త్వరలోనే నెరవేర్చుతామని అన్నారు. ఉచిత బస్సుప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, గృహజ్యోతి పథకాలు ప్రజలకు అమలు చేశామని వివరించారు. నియోజకవర్గంలో ప్రభుత్వం కల్పించిన పథకాల వల్ల లబ్ది పొందిన వారి జాబితాను రూపొందించి అందరు మండలపార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వాలనే లక్ష్యంతో వారితో సమావేశాలు కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలవల్ల గ్రామాల్లో 80నుండి 90శాతం లబ్ది పొందుతున్నా కానీ వారికి జరిగిన లబ్దిని గ్రామస్థాయిలోని నాయకులు, కార్యకర్తలు వివరించలేకపోతున్నారని తీవ్ర ప్రచారలోపం తమవైపు ఉందని గుర్తుచేశారు. జిల్లేడ్‌చౌదరిగూడ, నందిగామమండల కాంప్లెక్స్ సముదాయనిర్మాణంకోసం ప్రతిపాదనలు, కొందుర్గు, కొత్తూరు మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల మంజూరీకి ప్రతిపాదనలు, అదేవిధంగా కొందుర్గు మినీ స్టేడియం, షాద్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాల, షాద్‌నగర్‌లో ఐటిఐ కళాశాల, కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామంలో బస్టాండ్‌నిర్మాణం, చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాద్‌నగర్‌లో డయాలసిస్ కేంద్రం, నందిగామ తహసీల్దార్ కార్యాలయనిర్మాణం మంజూరీకై ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అభివృద్ధి పెద్దఎత్తున చేపడుతుంటే ప్రతిపక్షాలు అధికార పార్టీపై ఆరోపణలు చేసేందుకు బజారులో పడి బట్టలు చింపుకుంటున్నారని ధ్వజమెత్తారు. దశలవారీగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతుందని శంకర్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ బాబర్ ఖాన్, మండలపార్టీఅధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వీరేశం, జంగ నర్సింహ్మయాదవ్, రాజు, సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షుడుబాల్‌రాజ్‌గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, పాల్గొన్నారు.

అరబిందో స్కూల్‌లో అలరించిన సైన్స్‌ఫేర్

అరబిందో హైస్కూల్‌లో సైన్స్ ఫేర్‌ను తిలకిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, మార్చి 1, ప్రభాతవార్త:
భవిష్యత్తులో విజ్ఞానశాస్త్రం, సాంకేతికరంగాలను బలోపేతం చేసేందుకు చిన్నప్పటినుండే చదువుతోపాటు ఆయారంగాలపట్ల విద్యార్థులకు అవగాహన, ప్రావీణ్యం కల్పించవలసినబాధ్యత విద్యాసంస్థలు, ఉపాధ్యాయులపై ఉందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఆమనగల్లు మండల ఇంచార్జీ ఎంఈఓ పాండు అన్నారు. పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభాపాటవాలు వెలికితీయడమేకాకుండా వారిని ఆయా రంగాల పట్ల ఆసక్తి పెంపొందించవచ్చని వారు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అరబిందో హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఎంఈఓ పాండు ముఖ్య అతిథులుగా హాజరైనారు. పాఠశాల కరస్పాండెంట్ నల్లబోలు సుధీర్‌రెడ్డి, అకాడమిక్ అడ్వయిజర్ ప్రేమలత అధ్యక్షతన ముఖ్య అతిథులు రిబ్బన్‌కట్‌చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వస్తుప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మేడ్చల్, మార్చి 1, ప్రభాతవార్త:
మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ అమరవీరులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాదిగజాతికోసం, ఏబిసిడి వర్గీకరణకోసం ప్రాణాలను త్యాగంచేసిన అమరవీరులకు పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మందకృష్ణమాదిగ ఆదేశాలమేరకు మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, మాదిగజాతి ఎప్పటికీ అమరవీరుల త్యాగానికి రుణపడి ఉంటుందని తెలిపారు. వారి ఆత్మకు శాంతికలగాలని, ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా వారి త్యాగాలను మరువబోమంటూ నినాదాలుచేస్తూ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్‌జిల్లా యువసేన అధ్యక్షుడు డబీలీపురం పరశురాంమాదిగ, మేడ్చల్‌జిల్లా ఎమ్మెస్‌పి వైస్‌ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాలనర్సింహమాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్‌నాయకులు రమేశ్‌మాదిగ, రామకృష్ణమాదిగ, సాయిలుమాదిగ, బాలకృష్ణమాదిగ, కుమార్‌మాదిగ, దిరాజ్‌మాదిగ, సుధాకర్‌మాదిగ, ప్రభాకర్ మాదిగ, భిక్షపతి, యాదగిరిమాదిగ, సుధాకర్‌మాదిగ పాల్గొన్నారు.

దామరిగిద్ద అభివృద్ధికి చేవెళ్ల ఎమ్మెల్యే సహకారం అభిందనీయం

-దామరిగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశంగుప్తా

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న దామరిగిద్ద మాజీసర్పంచ్ వెంకటేశంగుప్తా

చేవెళ్ళ, మార్చి 1, ప్రభాతవార్త:
చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరిగిద్ద అభివృద్ధికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారం అభినందనీయమని దామరిగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశంగుప్తా అన్నారు. శనివారం చేవెళ్లమండలం దామరిగిద్దలో 10లక్షల రూపాయల నిధులతో నిర్మించే సిసిరోడ్డు పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా దామరిగిద్ద మాజీసర్పంచ్ వెంకటేశంగుప్తా మాట్లాడుతూ దామరగిద్దగ్రామంలో అభివృద్ధి పనులకు విరివిగా నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామానికికావాల్సిన వసతులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమకూర్చారన్నారు. గ్రామంలో మౌలికవసతుల కల్పనకు తన శాయశక్తులా కృషిచేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు గ్రామస్థులు ఋణపడి ఉన్నామన్నారు. గ్రామంలో మొత్తం సిసిరోడ్లు, మురుగుకాలువలు మంజూరుచేయించి, పూర్తి చేయించారన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనస్వంతనిధులతో తమ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మాల నర్సింలు, అంజయ్య, బేగరి అనిల్, బోడ రామయ్య, మల్లేష్, శేఖర్, స్వామి, బీంరాజ్, కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషి

-తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

స్వర్గీయ రాజేందర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

చేవెళ్ళ, మార్చి 1, ప్రభాతవార్త:
స్వర్గీయ రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషిచేస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మండలకేంద్రంలోని అయనవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి వారికిసేవలుచేయడం మా అదృష్టమన్నారు. స్వర్గీయ రాజేందర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు తమకుటుంబం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈకార్యక్రమం లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జడ్పిటిసి అవినాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాసన్నగారి మాణిక్యరెడ్డి, బ్యాగరి నర్సింలు, మాణిక్యరెడ్డి, మంగళి యాదగిరి, ఘనపురం చింటూ, పడాల ప్రభాకర్, రమేష్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, దండు సత్తి, రవీ, వెంకమ్మాళ్ల క్రిష్ణా, ఎర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మతాలకతీతంగా ప్రజలు సహకరించుకోవాలి

-మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి

పీస్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త:
పండుగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు మతాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించి ఒకరికొకరు తోడ్పాటునందించుకోవాలని మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పీస్‌కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఏసిపి మాట్లాడుతూ స్థానికేతరులతోనే సమాజంలో అలజడులు జరిగే అవకాశాలు ఉన్నాయని, మతాల పేరు చెప్పి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుడ్డిగానమ్మి ఆశ్రయంకల్పిస్తే మనకు తెలియకుండానే మన ఇంట్లోనే బాంబులు దాచిపెట్టిన సంఘటనలు గతంలో చూశామని తెలిపారు. కలిసి మెలిసి ఉన్న స్థానికులతో సమస్యలులేవని, బతుకు తెరువుపేరుతోవచ్చి అలజడులు సృష్టించే వారితోనే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా పండుగల సమయాలలోనే సమాజంలో మతాల మధ్య చిచ్చుపెట్టే అవకాశముందని తెలిపారు. కిరాయికి వచ్చేముందు వారి పూర్తివివరాలు తెలుసుకోవాలని సూచించారు. పేదల ఆకలితీర్చేందుకు జరుపుకునే రంజాన్‌పండుగను సామరస్యంగా జరుపుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఉగాది, వినాయకచవితి, బోనాలు, దసరా నవరాత్రులను సజావుగా జరిగే విధంగా ఒకరికొకరు తోడ్పాటునందించుకోవాలని సూచించారు. మైక్‌సౌండ్‌తో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నియమానుసారపద్ధతితో ఏర్పాటుచేసుకునేందుకు ప్రత్యేకసమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, వాడినా చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో ఒకరికొకరు సహకరించుకుని జీవించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజాహరినాథ్, నాయకులు ప్రేమ్‌దాస్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అర్జున్, దశరథ్, రాఘవరెడ్డి, కాంగ్రెస్‌పార్టీమండల మాజీ అధ్యక్షుడు వర్ధారెడ్డి, ముస్లింసోదరులు మహబూబ్‌అలీ, లాయక్‌అలీ, రఫీక్, ఇనాయత్‌అలీ, ఆరిఫ్, అగాజానీ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు గొప్ప విషయం

-మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కొందుర్గు, మార్చి 1, ప్రభాతవార్త:
ప్రజాసేవయే తనధ్యేయమంటూ ప్రజాసేవచేసిన నాయకుడి జ్ఞాపకార్థం చలివేంద్రం నిర్వహించడం గొప్పవిషయమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్యయాదవ్, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపూర్ చౌరస్తాలో ఉత్తరాస్‌పల్లి మాజీ మండల ప్రాథమిక సభ్యుడు, బిఆర్ఎస్ మాజీ మండలపార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మధుసూదన్‌రెడ్డి మహదేవ్‌పూర్ గ్రామసర్పంచ్‌గా, సింగిల్‌విండో డైరెక్టర్‌గా, ఎంపిటిసిగా ఈప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిననాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హఫీజ్, బోడంపాటి రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ మాజీసర్పంచ్ ఎర్రం రాజారామేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులను మరువలేము

మాదిగ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు బండెల పరమేష్

కీసర, మార్చి 1, ప్రభాతవార్త:
మాదిగ అమరవీరులను మరువలేమని రాంపల్లి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు బండెల పరమేష్ అన్నారు. శనివారం నాగారమున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని అంబేద్కర్‌విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగజాతి అభ్యున్నతికి కృషి చేసిన అమరవీరులను మరువలేమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మీసాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్‌రావు, నాయకులు మంచాల మహేందర్, నీరుడు మధుబాబు, సాయితేజ, గౌతమ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మార్చి 1, ప్రభాతవార్త:
ఆసుపత్రులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలను సిఎంఆర్ఎఫ్‌తో ఆదుకోవడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్సపొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్‌మండలాలకు, తాండూరు పట్టణానికి చెందిన 77మంది లబ్దిదారులకు దాదాపు రూ.33లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానికనాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుకోని సంఘటనలు, తీవ్ర అనారోగ్యాలతో నిరుపేదలు ఆసుపత్రులపాలై అప్పుల ఊబిలో కూరుకుపోవడం జరుగుతుందని, అలాంటివారు ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన రశీదులతో ముఖ్యమంత్రి సహాయనిధిని కోరుతూ దరఖాస్తు చేసుకుంటే వారికి సిఎం రిలీఫ్‌ఫండ్ కింద ఆదుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

గురుకుల్ అభివృద్ధి కోసం సిఎం, మంత్రులకు ఉత్తరాలు

ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి పరిచి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతూ పూర్వవిద్యార్థులు ముఖ్యమంత్రి, మంత్రులకు ఉత్తరాలు పంపారు. ఈమేరకు శనివారం ఘట్‌కేసర్ తపాలా కార్యాలయంలో పూర్వవిద్యార్థి జమిరుద్దిన్‌తో పాటు మిత్రులు సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులందరి చిరునామాలకు ఉత్తరాలను రాసి స్పీడ్‌పోస్టు ద్వారా వేశారు. గురుకుల్‌ను కాపాడుకుందాం అంటూ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాల ఉద్యమం కొనసాగుతున్నది. పూర్వవిద్యార్థి సురేశ్‌కుమార్ గురుకుల్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉత్తరాలనువేశారు. ఈకార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, కొత్తకొండ వెంకటేశ్, సార శ్రీనివాస్‌గౌడ్, అబ్బాస్‌ఆలీ, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణామాచారీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి: సిఐ

ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:
మతసామరస్యాన్ని చాటేవిధంగా పండుగలు జరుపుకోవాలని ఘట్‌కేసర్‌ఇన్‌స్పెక్టర్ పందిరి పరశురాం అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో పవిత్రరంజాన్‌మాసం ప్రారంభమైన సందర్భంగా ఆయన ముస్లిం మత పెద్దలు, రాజకీయపార్టీలనాయకులతో శాంతికమిటీసమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అందరూ మతవిద్వేషాలులేకుండా పండుగలను జరుపుకోవాలని సూచించారు. అనవసరంగా శాంతిభద్రతలసమస్యలు సృష్టించేవారిపై నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగాచర్యలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఐలు నర్సింహ్మ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, జామామసీ జ్జిద్‌కమిటీ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, ప్రధానకార్యదర్శి నబీ, మాజీకౌన్సిలరు బండారి ఆంజనేయులు, మాజీ కోఫ్షన్‌సభ్యులు ఎండి.ఇక్బాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులోదూకి మహిళ ఆత్మహత్య

షాద్‌నగర్, మార్చి 1, ప్రభాతవార్త:
ఫరూఖ్‌నగర్ మండలం భీమారం గ్రామంలో కుటుంబ